MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

# మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక






ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 6 | సంచిక : 13 | మంగళవారం 13 జనవరి 2026 | పేజీలు : 4 | వెల : 3/-





# ప్రజలతో మమేకమై..

- తెలుగు ప్రజలకు భోగి శుభాకాంక్షలు తెలిపిన ఏపీ సీఎం చంద్రబాబు
- భోగి మంటలు ప్రతి కుటుంబానికి కొత్త వెలుగులు తేవాలని ఆకాంక్ష
- అందరి జీవితాలు భోగభాగ్యాలతో వర్ధిల్లాలని మనసారా కోరుకుంటున్నట్లు వెల్లడి

ప్రజల ఆశయాల సాధనకు అండగా ఉంటానని హామీ

సంక్రాంతి వేడుకల్లో సీఎం చంద్రబాబు..

**తిరుపతి**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సొంత గ్రామమైన నారావారిపల్లెలో సంక్రాంతి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలతో కలిసి సరదాగా గడిపారు. తన నివాసం ముందున్న మైదానంలో చుట్టుపక్కల ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నిర్వహించిన గ్రామీణ క్రీడా పోటీలను సీఎం చంద్రబాబు, నారా భువనేశ్వరి దంపతులు స్వయంగా వీక్షించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేసి, పిల్లలతో ఫొటోలు దిగి వారిలో ఉత్సాహం నింపారు. ఈ వేడుకల్లో నారా, నందమూరి కుటుంబాలకు చెందిన చిన్నారులు కూడా పాల్గొనడం విశేషం. సొంతూరులో పండుగ జరుపుకొంటూనే.. అటు కుటుంబ సభ్యులు, ఇటు సామాన్య ప్రజలతో సమయాన్ని గడుపుతూ.. సీఎం అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. రాజకీయ హడావుడికి దూరంగా, గ్రామీణ వాతావరణంలో జరిగిన ఈ వేడుకలు స్థానికుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాయి. - మిగతా 3లో








## క్షుద్ర రాజకీయాలు మానుకోకుంటే నీకు రాజకీయ గల్లంతే

### జగన్‌కు మంత్రి సవిత హెచ్చరిక

### టీఆర్ఎస్ పార్టీవాళ్లకు, మీకున్న చీకటి ఒప్పందం ఏమిటి?



**పెనుకొండ/శ్రీసత్యసాయి**

'రాయలసీమను సస్య శ్యామలం చేయాలని సీఎం చంద్రబాబునాయుడు అహర్నిశలు కృషి చేస్తుంటే, రాయలసీమ బిడ్డగా సహకరించడం మానేసి, జగన్ విషం కక్కుతున్నారు... స్వార్థ రాజకీయాల కోసం అన్నదమ్ముల్లా ఉండే తెలంగాణా, ఏపీ ప్రజల మధ్య బీఆర్ఎస్ నేతలతో కలిసి చిచ్చుపెడుతున్నారు.... కోర్టులో కేసులు వేసి, రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని నేనే ఆపించానని బీఆర్ఎస్ - మిగతా 3లో

## నిధులు పొందిన రాష్ట్రాల్లో

# ఏపీ మూడోది



- వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్
- గత 19 నెలల్లో ఆరోగ్య రంగానికి 48 శాతం నిధులు తమ శాఖ వెచ్చించింది
- మిగిలిన నిధుల విడుదల కోసం కేంద్ర ఆర్థిక శాఖతో తక్షణమే చర్చించాలి
- పూర్తి స్థాయిలో కేంద్ర సాయం సాధించాలని అధికారులకు మంత్రి ఆదేశం
- ఏపీలో ఎన్డీయే ప్రభుత్వ కృషిని కేంద్రం గుర్తించింది

**అమరావతి**

15వ ఆర్థిక సంఘం సిఫార్సు మేరకు రాష్ట్రంలో ఆరోగ్య రంగానికి రూ. 567 కోట్ల గ్రాంట్‌ను కేంద్రం విడుదల చేసిందని ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. ఇవి ఆఖరి విడత నిధులని ఆయన తెలిపారు. గత 19 నెలల్లో ఆరోగ్య రంగానికి 48 శాతం నిధులు తమ శాఖ వెచ్చించిందని వివరించారు. మంగళవారం రాజధాని అమరావతిలో ఉన్నతాధికారులతో 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ వ్యయంపై మంత్రి సత్యకుమార్ సమీక్షించారు. అనంతరం - మిగతా 3లో

## త్వరలో తీపి కబురు

- ఈపీఎఫ్ఓ, ఈఎస్ఐసీ వేతన పరిమితి పెంపు?
- ఉద్యోగుల సామాజిక భద్రతా పథకాలను మరింత బలోపేతం
- ప్రస్తుత సమాచారం ప్రకారం, ఈ రెండు సంస్థల వేతన పరిమితిని నెలకు రూ.25,000 నుంచి రూ.30,000 మధ్య స్థాయికి పెంచాలని భావిస్తోంది




## ప్రభుత్వ బడుల్లో చదివిన

# విద్యార్థుల ప్రతిభ

### అభినందించిన సీఎం చంద్రబాబు



**అమరావతి**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం షెడ్యూల్డ్ కులా లు, షెడ్యూల్డ్ తెగలు మరియు ఇతర వెనుక బడిన తరగతులకు చెందిన పిల్లలకు ఉచిత, నాణ్యమైన ఆవాస విద్యను అందించే లక్ష్యం తో 1983లో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలను ప్రారంభించింది. ప్రస్తుతం, రాష్ట్రవ్యాప్తంగా 67 బాలుర సంస్థలు మరియు 123 బాలికల సంస్థలతో కలిపి మొత్తం 190 సాంఘిక సంక్షేమ గురుకుల సంస్థలు ఐదవ తరగతి నుండి ఇంటర్మీడియ ట్ వరకు విద్యను అందిస్తూ పనిచేస్తున్నాయి. 2022లో, అన్ని ఏపీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ మరియు జూనియర్ కళాశాలలకు 'డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకులాలు'గా పేరు మార్చబడింది. 2025-26 యొక్క ముఖ్య విజయాలు.. ఎస్సెస్సీ ఉత్తీర్ణత శాతం: 98.59 శాతం, ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత శాతం: 98.41 శాతం,ఎ షైనింగ్ స్టార్ అవార్డుల కింద - మిగతా 3లో

# సమ్ థింగ్ స్పెషల్‌గా పవన్

**కాకినాడ :** పొత్తు కుదుర్చడంలో ఆయనదే కీరోల్. ఇంకో పది, పదిహేనేళ్లు కలిసే ఉంటామని చెప్తున్నది కూడా ఆయనే. ఎవరెన్ని కుట్రలు చేసినా కూటమి ఒకటిగానే ఉంటుందని.. జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పదే పదే చెప్తున్నారు. కూటమి లాంగ్ లీవ్ అంటూ పవన్ స్టేట్‌మెంట్ ఇవ్వడం ఇదే మొదటి సారి కాదు. అయినా ఈసారి పిఠాపురం వేదికగా పవన్ చేసిన వ్యాఖ్యలు అయితే సమ్‌థింగ్ స్పెషల్‌గా మారాయి. ఇంటా, బయటా అందరికీ ఓ సంకేతం పంపించేలా ఆయన చేసిన ప్రకటన ఇప్పుడు పెద్ద చర్చకు దారితీస్తోంది. నిజానికి కూటమి విషయంలో చంద్రబాబు కంటే ముందే పవన్ ఓపెన్ స్టేట్‌మెంట్లు ఇస్తూ వస్తున్నారు. తాము కలిసే ఉంటామని.. ఇంకో 15ఏళ్లు చంద్రబాబే సీఎంగా ఉండాలని చెప్తూ వస్తున్నారు. అయితే ఈ సారి పవన్ చేసిన వ్యాఖ్యలు సొంత పార్టీ నేతలను ఉద్దేశించే అన్న చర్చ జరుగుతోంది. జనసేనలో కొందరు నేతలు.. టీడీపీ, బీజేపీ నేతలతో కలిసి ముందుకు సాగకపోవడంతో పాటు.. అలయన్స్‌కు భంగం కలిగించేలా బిహేవ్ చేస్తున్నారట. అక్కడక్కడ సమస్యలు ఉన్నాయని..వాటిని పెద్దగా చేసి చూపించే ప్రయత్నం జరుగుతోందనేది పవన్ దృష్టికి వచ్చిందట. దీంతో సమయం సందర్భంగా చూసి మరీ.. పిఠాపురం వేదికగా.. అటు రాజకీయ ప్రత్యర్థులకు.. ఇటు సొంత పార్టీ జనసేన నేతలకు పవన్ క్లియర్ కట్ ఇండికేషన్ ఇచ్చారని టాక్ నడుస్తోంది. చంద్రబాబుకు, తనకు మధ్య మంచి సయోధ్య ఉందని కూడా పవన్ స్పష్టం చేశారు. ఇద్దరి మధ్య ఎలాంటి విభేదాలు, గ్యాప్‌లు లేవని చెప్పుకొచ్చారు పవన్. సేమ్‌టైమ్ పిఠాపురంలో కొందరు చేస్తున్న కుట్రలు ఫలించవంటూ.. తమ రాజకీయ ప్రత్యర్థులను గట్టిగానే టార్గెట్ చేశారు పవన్. గత ప్రభుత్వం కేవలం బూతులు తిట్టడం, అక్రమ కేసులు పెట్టడంపైనే దృష్టి పెట్టిందని, ఇప్పుడు పిఠాపురంలో మళ్లీ అదే పద్ధతులను అమలు చేయాలని చూస్తున్నారని ఫైరయ్యారు. పులివెందులలో సొంత బాబాయిని చంపినా అది వార్త కాదు, కానీ పిఠాపురంలో చిన్న పిల్లల గొడవ పడితే దానికి కులమతాల రంగు పులిమి రచ్చ చేస్తారా అంటూ విమర్శించారు. పిఠాపురంలో అశాంతి సృష్టించాలని చూస్తే, ఇక్కడే కూర్చునే అరాచక శక్తులను ఏరివేస్తానంటూ గర్జించారు సేనాని. తనను మెత్తని మనిషిగా భావించి నెత్తికెక్కాలని చూడొద్దన్న పవన్.. గొడవ పెట్టుకోవాలంటే తాను కూడా సిద్ధమేనంటూ సవాల్ చేసి మరింత ఇంట్రెస్టింగ్ చర్చకు దారి తీశారు. కూటమిని వీక్ చేసేందుకు కొందరు కుట్రలు చేస్తున్నారని, అలాంటి ప్రయత్నాలు చేసేవారు తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.ఏపీలో టీడీపీ, బీజేపీ.. కూటమి ఏర్పాటులో జనసేన అధినేత పవన్ కీరోల్ ప్లే చేశారనేది ఓపెన్ సీక్రెట్. ఈ విషయంపై పవన్ కూడా పలుసార్లు క్లారిటీ ఇచ్చారు. అదే పవన్ కల్యాణ్ ఇప్పుడు కూటమి లాంగ్ లీవ్



అని పదేపదే చెప్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నెక్స్ట్ డే నుంచే పవన్ ఈ స్లోగన్‌ను బలంగా వినిపిస్తున్నారు. చాలాకాలం పాటు కూటమి అధికారంలో కొనసాగాలని, అనుభవం ఉన్న చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో నడవాలని ఆకాంక్షిస్తున్నారు. లేటెస్ట్‌గా పిఠాపురంలో జరిగిన సంక్రాంతి వేడుకల్లో కూడా ఆయన ఇదే అంశాన్ని మరోసారి గుర్తు చేయడం ఆసక్తికరంగా మారింది.రాజకీయ ప్రత్యర్థులు అధికార పక్షాన్ని బలహీనపర్చాలని కోరుకోవడం, ప్రయత్నించడం కామనే. ఈ క్రమంలో గతంలోనే వైసీపీకి తేల్చి చెప్పారు పవన్. మీరెన్ని ప్రయత్నాలు, కుట్రలు చేసినా కూటమిని విడదీయలేదరని గతంలోనే పలుసార్లు ఓపెన్ స్టేట్‌మెంట్లు ఇచ్చారు. అయితే ఈ సారి పవన్ వార్నింగ్‌లు మాత్రం బయటి వాళ్లకంటే.. సొంత పార్టీ నేతలకే ఎక్కువ తాకుతున్నాయట. కూటమిలో ఉన్న మూడు పార్టీల మధ్య పైస్థాయిలో సఖ్యత ఉన్నా, గ్రౌండ్ లెవెల్‌లో సమన్వయం లోపించిందన్న ప్రచారం ఉంది. అక్కడక్కడ లీడర్ల ఆధిపత్య పోరు, హవా చూపించాలన్న ప్రయత్నాలతో ఐక్యతకు ముప్పుగా మారొచ్చన్న ఆందోళన ఉంది. ఈ క్రమంలోనే కిందిస్థాయి కార్యకర్తలు, నేతలకు క్లియర్ కట్ ఇండికేషన్ పంపించేందుకే పవన్ ఇలాంటి స్టేట్‌మెంట్ ఇచ్చారంటున్నారు.

**ఆ రెండు జిల్లాలు...**

రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో కూటమి నేతల మధ్య విభేదాలున్నాయి. టీడీపీ అత్యధిక స్థానాల్లో గెలిచింది. జనసేన కేవలం 21 స్థానాల్లో మాత్రమే విజయం సాధించింది. 175 నియోజకవర్గాల్లో 21 నియోజకవర్గాలంటే లెక్కలో పెద్ద అంకె కాదన్నది అందరికీ తెలుసు. కానీ పవన్ కల్యాణ్ మాత్రం ఆ ఇరవై ఒక్క నియోజకవర్గాలు మాత్రమే కాకుండా మిగిలిన నియోజకవర్గాల్లో కూటమి నేతల మధ్య నెలకొన్న విభేదాలను గురించి పెద్దగా పట్టించుకోవడం లేదు. ఒకరకంగా చెప్పాలంటే పవన్ కల్యాణ్ ఎప్పటిలాగానే ఆ రెండు జిల్లాలకే పరిమితమయి తన రాజకీయాలు చేసే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. పవన్ కల్యాణ్ తరచూ తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలతో పాటు అప్పుడప్పుడు గిరిజన ప్రాంతాలకు వెళ్లి వస్తున్నారు.కూటమి నేతల మధ్య విభేదాలను పరిష్కరించుకోవడానికి ఎన్నికల ముందు నుంచే అన్ని పార్టీలతో కలసి సమన్వయ కమిటీని ఏర్పాటు చేసుకున్నాయి. రాష్ట్ర స్థాయిలో ఒకటి, జిల్లా స్థాయిలో మరొక సమన్వయ కమిటీలు ఏర్పడ్డాయి. కానీ రెండేళ్లవుతున్నప్పటికీ ఈ జిల్లా సమన్వయ కమిటీ కానీ, రాష్ట్ర స్థాయి సమన్వయ కమిటీ కానీ కలసి కూర్చుని చర్చించలేదు. విభేదాలపై దృష్టి పెట్టలేదు. ఎన్నికలకు ఇంకా సమయం ఉందని పవన్ కల్యాణ్ అనుకుంటూ ఉండవచ్చు. కానీ అప్పటికి నేతల మధ్య గ్యాప్ పెరిగి పూడ్చలేనంతగా తయారవుతుందని, మొగ్గలోనే విభేదాలను తుంచేస్తే కూటమి పదికాలాల పాటు పదిలంగా ఉంటుందన్న సూచనలు వెలువడుతున్నాయి. గ్యాప్ పెరిగే కొద్దీ పార్టీని వీడే వారి సంఖ్య కూడా ఎక్కువవుతుందన్న విషయాన్ని గ్రహిస్తే మంచిది.

# రాజధాని రచ్చ

**అమరావతి :** అమరావతి రాజధాని విషయంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ , ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అవలంబిస్తున్న తీరు రాజకీయ వర్గాల్లోనే కాకుండా సామాన్య ప్రజల్లోనూ తీవ్ర చర్చకు దారితీస్తోంది. ఒక ప్రధాన రాజకీయ పార్టీ రాష్ట్ర భవిష్యత్తుకు సంబంధించిన కీలకమైన అంశంపై కాలక్రమేణా తన వైఖరిని మార్చుకుంటూ రావడం, ఆ పార్టీ రాజకీయ పరిపక్వతను , విశ్వసనీయతను ప్రశ్నార్థకం చేస్తోంది.రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సాక్షిగా అమరావతిని రాజధానిగా నిర్ణయించినప్పుడు, అప్పటి ప్రతిపక్ష నేతగా జగన్ మోహన్ రెడ్డి హృదయపూర్వకంగా ఆమోదం తెలిపారు. రాజధాని కనీసం 30 వేల ఎకరాల్లో ఉండాలి, అప్పుడే అది మహా నగరమవుతుంది అని ఆనాడు ఆయన చేసిన ప్రసంగాలు నేటికీ రికార్డుల్లో ఉన్నాయి. అయితే, అధికారంలోకి వచ్చిన తర్వాత అదే 33 వేల ఎకరాల సేకరణను తప్పుబట్టడం, దానిని ఒక రియల్ ఎస్టేట్ కుంభకోణంగా చిత్రించడం ప్రజల్లో మొదటి అనుమాన బీజాన్ని నాటింది. 2019 ఎన్నికల ప్రచారంలో చంద్రబాబు కంటే గొప్పగా అమరావతిని నిర్మిస్తాం అని ప్రజలకు హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన జగన్, అనూహ్యంగా మూడు రాజధానుల నినాదాన్ని తెరపైకి తెచ్చారు. వికేంద్రీకరణ పేరుతో అమరావతిని కేవలం శాసన రాజధాని కే పరిమితం చేయడం వల్ల వేల సంఖ్యలో రైతులు రోడ్డున పడ్డారు. ఐదేళ్ల పాటు అభివృద్ధిని పూర్తిగా నిలిపివేసి, న్యాయస్థానాల్లో కేసులు వేస్తూ కాలయాపన చేయడం వల్ల రాజధాని ప్రాంతం ఒక శిథిలారణ్యంగా మారిందిమూడు రాజధానుల విధానానికి మద్దతు లభించలేదు. ఎన్నికల్లో మునుపెన్నడూ లేని విధంగా 11 సీట్లకు పడిపోయిన తర్వాత, వైసీపీ తన పంథాను మార్చుకున్నట్లు కనిపించింది. మళ్లీ తాము కూడా అమరావతినే రాజధానిగా కొనసాగిస్తామని సజ్జల ప్రకటించారు. కానీ ఇప్పుడు కొత్తగా అమరావతిని నదీగర్భంలో కడుతున్నారంటూ జగన్ చేస్తున్న వ్యాఖ్యలు మరో కొత్త



గందరగోళానికి తెరలేపాయి. రివర్ బేసిన్ అంటే ఏమిటో స్పష్టత లేకుండా ఇటువంటి ఆరోపణలు చేయడం కేవలం అభివృద్ధిని అడ్డుకోవడమేనని విమర్శలు వస్తున్నాయి. గతంలో ఇదే అమరావతిలో తన నివాసాన్ని నిర్మించుకున్నప్పుడు లేని పర్యావరణ ముప్పు, ఇప్పుడు ప్రభుత్వం అభివృద్ధి చేస్తుంటేనే కనిపిస్తోందా అని సామాన్య జనం ప్రశ్నిస్తున్నారు. రాజకీయాల్లో వ్యూహాలు మారవచ్చు కానీ, ఒక రాష్ట్ర మనుగడకు సంబంధించిన ప్రాజెక్టుపై విధానం మాటిమాటికీ మారకూడదు. జగన్ , వైసీపీ అనుసరిస్తున్న ఈ "యూ-టర్న్" రాజకీయం వల్ల ప్రజల్లో పార్టీ పట్ల నమ్మకం సడలుతోంది. ఒకసారి రాజధాని అని, మరోసారి కాదని, మళ్ళీ అవునని, ఇప్పుడు మునిగిపోతుందని చెప్పడం ద్వారా వైసీపీ తన సొంత కేడర్‌ను కూడా అయోమయంలో పడేస్తోంది. నిత్యం మాట తప్పను.. మడమ తిప్పను అని చెప్పే నాయకుడు, రాజధాని విషయంలో ఇన్నిసార్లు మాట మార్చడం ఆయన రాజకీయ జీవితంలో ఒక పెద్ద మైనస్‌గా మిగిలిపోయే ప్రమాదం ఉంది. ప్రజలు రాజకీయ పార్టీల నుంచి ఆశించేది స్థిరత్వం. ఈ గందరగోళం ఇలాగే కొనసాగితే, రాబోయే రోజుల్లో కూడా ప్రజల నుంచి సానుకూల స్పందన రావడం కష్టమే. ఇప్పటికైనా విమర్శల కోసం విమర్శలు మానేసి, నిర్మాణాత్మకమైన వైఖరిని అవలంబించడమే ఆ పార్టీకి శ్రేయస్కరం అనేది ఎక్కువ మంది భావన.

## అసెంబ్లీలో రప్పా...రప్పా రాజకీయం

**నెల్లూరు :** అసెంబ్లీ శీతాకాల సమావేశాలు ఫిబ్రవరిలో జరగనున్నాయి. కూటమి అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర దాటుతోంది. ప్రతిపక్ష హోదా ఇవ్వనిదే సభకు హాజరుకామని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ స్పష్టం చేసింది. ఇప్పటికీ అదే స్టాండ్ తో ఉంది. మరోవైపు వరుసగా పని దినాలు కలుపుకొని శాసనసభకు 60 రోజులపాటు హాజరు కాకుంటే ఎమ్మెల్యేలపై సస్పెన్షన్ వేటు పడే అవకాశం ఉంది. ఇప్పటికే శాసనసభ ఎథిక్స్ కమిటీ సమావేశం జరిగింది. వైసీపీ ఎమ్మెల్యేల గైర్హాజరుపై చర్చించారు. ప్రభుత్వానికి నివేదించనున్నారు. స్పీకర్ ద్వారా మరోసారి నోటీసులు జారీ చేసే అవకాశం ఉంది. సాధారణంగా అసెంబ్లీ శీతాకాల సమావేశాలు నవంబర్ నుంచి జనవరి మధ్య జరగాలి. కానీ ఈసారి ఆలస్యం జరిగింది. ఫిబ్రవరిలో సమావేశాలు ఉంటాయని తెలుస్తోంది. దాదాపు పది రోజులపాటు సభను కొనసాగించాలని స్పీకర్ నిర్ణయించినట్లు సమాచారం.అయితే ఈసారి కూటమి ప్రభుత్వం శాసనసభ సమావేశాల్లో వ్యూహాత్మకంగా వ్యవహరించనున్నట్లు తెలుస్తోంది. గడిచిన ఏడాదిన్నర కాలంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు గురించి సమగ్రంగా వివరించనున్నారు ఈ సభ ద్వారా. అమరావతి రాజధాని, పోలవరం ప్రాజెక్ట్, విశాఖలో పరిశ్రమల ఏర్పాటు, ఏపీకి భారీగా వస్తున్న ప్రాజెక్టులు, తయారీ రంగం పరిశ్రమలు.. ఇలా ప్రతి అంశం గురించి సమగ్రంగా చర్చించే వీలుగా సభలు ఉండనున్నాయి. అర్థవంతమైన చర్చకు తెర లేపనున్నారు. ముఖ్యంగా విపక్ష పాత్రను కూడా అధికార పార్టీ ఎమ్మెల్యేలు పోషించనున్నారు. ప్రజల తరపున బలమైన వాయిస్ వినిపించి ప్రభుత్వం నుంచి సమాధానాలు రాబట్టనున్నారు. అందుకే లోతైన అధ్యయనం చేయాలని పార్టీ ఎమ్మెల్యేలకు చంద్రబాబు సూచించారు. మంత్రులు కూడా సమగ్ర వివరాలతో సభకు హాజరుకావాలని ఇప్పటికే సంకేతాలు పంపించారు.ఏపీలో కూటమి అధికారంలోకి వచ్చిన నాటికి రాష్ట్ర పరిస్థితి ఎలా ఉంది? ఇప్పుడు ఎలా ఉంది అనే అంశంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ఇచ్చే అవకాశం ఉంది. ఎందుకంటే ఇటీవల పెట్టుబడులను ఆకర్షించడంలో ఏపీ దేశంలోనే ప్రథమ స్థాయిలో నిలిచింది. దేశవ్యాప్తంగా ఉన్న అన్ని రాష్ట్రాలకు వచ్చిన పెట్టుబడుల ప్రతిపాదనల్లో.. 25% ఏపీకి రావడం నిజంగా శుభపరిణామం. ఇందులో సగం పెట్టుబడులు వచ్చిన ఏపీ అభివృద్ధి సాధించినట్టే.

## ప్రజలతో మమేకమై..

-మొదటిపేజీ తరువాయి

నారావారిపల్లెకు చుట్టు పక్కల ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పిల్లలు ఈ క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఒక్కో స్కూల్‌కు చెందిన పిల్లలతో సీఎం చంద్రబాబు దంపతులు వేర్వేరుగా గ్రూప్ ఫొటోలు దిగారు. ఈ క్రీడల్లో నారా, నందమూరి కుటుంబ చిన్నారులు పాల్గొనడం విశేషం. వీరిలో గెలుపొందిన వారికి ఇతర పిల్లలతో సమానంగా బహుమతులు అందజేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో నారా దేవాన్ష్ పలు పోటీల్లో పాల్గొని ఆకట్టుకున్నారు.

**పరదాల సంస్కృతికి భిన్నంగా..**

పరదాల సంస్కృతికి పూర్తిగా భిన్నంగా, సొంతూరు నారావారిపల్లెలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజలతో నేరుగా మమేకమయ్యారు. క్రీడా పోటీల అనంతరం ఇంటికి వెళ్లే మార్గమంతా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.

**అర్జీల స్వీకరణ..**

ముఖ్యమంత్రి స్వయంగా తమ అర్జీలు స్వీకరించడంపై ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. చుట్టు పక్కల జిల్లాల నుంచి ప్రత్యేకంగా తరలివచ్చిన ప్రజలు కూడా చంద్రబాబుకు అర్జీలు అందజేశారు. సమస్యలు విన్న సీఎం చంద్రబాబు అక్కడికక్కడే సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయడం ప్రజల్లో విశ్వాసాన్ని పెంచింది.

**ప్రజాపాలనకు నిదర్శనంగా కార్యక్రమం..**

గ్రామీణ క్రీడలకు ప్రోత్సాహం, చిన్నారులపై ప్రత్యేక శ్రద్ధ, ప్రజల అర్జీలను స్వయంగా స్వీకరించడం వంటి చర్యలు చంద్రబాబు ప్రజాపాలనకు నిదర్శనంగా నిలిచాయి. నారావారిపల్లెలో జరిగిన ఈ కార్యక్రమానికి స్థానికంగా విశేష ఆదరణ లభించింది.

**అధికారులకు ఆదేశాలు..**

ప్రజల నుంచి తీసుకున్న వినతి పత్రాలను సీఎం చంద్రబాబు పరిశీలించారు. కొన్ని సమస్యలపై అక్కడికక్కడే అధికారులతో ఫోన్‌లో మాట్లాడి తక్షణ పరిష్కారానికి ఆదేశాలు జారీ చేశారు. తమ సమస్యలను ముఖ్యమంత్రి నేరుగా వినడంపై సామాన్య ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## క్షుద్ర రాజకీయాలు మానుకోకుంటే నీకు రాజకీయ గల్లంతే

-మొదటిపేజీ తరువాయి

నాయకుడు హరీష్ రావు అంటుంటే వైసీపీ బ్యాచ్ ఎందుకు ఖండించలేదు... బీఆర్ఎస్ నేతలతో వారికున్న చీకటి ఒప్పందం ఏమిటి..? .. ఇలా కుట్ర రాజకీయాలకు పాల్పడితే ఇప్పుడున్న 11 సీట్లు కూడా గల్లంతై... నీ చేతిలో ప్రజలు గుండు సున్నా పెట్టడం ఖాయం' అని జగన్ ను రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత హెచ్చరించారు. పెనుకొండలోని క్యాంపు కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఏపీలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంలోగాని, నదుల అనుసంధానంలో గాని సీఎం చంద్రబాబు పాత్ర మరువలేనిదన్నారు. ముఖ్యంగా రాయలసీమను సస్యశ్యామలంగా చేయడానికి ఆయన రేయింబవళ్లు కృషి చేస్తున్నారన్నారు. తెలంగాణాలోని రాజకీయ పక్షాలు తమ ఉనికి కోసం సీఎం చంద్రబాబు పేరును పావుగా చేసుకుని క్షుద్ర రాజకీయాలు చేస్తున్నాయన్నారు. రాయలసీమ బిడ్డగా వాటిని ఖండించాల్సిన జగన్, తన కరపత్రం మీడియా ద్వారా సీఎం చంద్రబాబుపైనా, కూటమి ప్రభుత్వంపైనా విషం కక్కుతున్నారన్నారు.

**బీఆర్ఎస్ నేతలతో జగన్ కున్న ఒప్పందం ఏమిటి..?**

కోర్టులో కేసుల వేసి, రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని తానే ఆపించానని బీఆర్ఎస్ నాయకుడు, మాజీ మంత్రి హరీష్ రావు ప్రకటించిన విషయాన్ని మంత్రి సవిత గుర్తు చేశారు. హరీష్ రావు వ్యాఖ్యలపై జగన్ గాని, ఆయన బ్యాచ్ గాని ఎందుకు స్పందించలేదని స్పందించలేదన్నారు. రాయలసీమకు జలాలివ్వకుండా బీఆర్ఎస్ నేతలు అడ్డుపడుతుంటే, జగన్ ఎందుకు మౌనంగా ఉంటున్నారని ప్రశ్నించారు. వారితో జగన్ కున్న చీకటి ఒప్పందం ఏమిటని నిలదీశారు. బీఆర్ఎస్ నేతలతో జగన్ కు విడదీయరాని బంధం ఉందంటూ, తాడేపల్లిలోని ఆయన ప్యాలెస్ ముందు కేసీఆర్ తో కలిసి ఉండే భారీ ఫ్లెక్సీని ఏర్పాటు చేశారని తెలిపారు.

**రాయలసీమకు వరద జలాలివ్వడం అన్యాయమా..?**

వెనుకబడిన రాయలసీమను సస్య శ్యామలం చేయడానికి సీఎం చంద్రబాబునాయుడు సముద్రంలో కలిసిపోతున్న గోదావరి వరద జలాలివ్వాలని సంకల్పించారని మంత్రి సవిత తెలిపారు.

## ప్రభుత్వ బడుల్లో చదివిన విద్యార్థుల ప్రతిభ

-మొదటిపేజీ తరువాయి

107 మంది విద్యార్థులు ఎస్సెస్సీ మరియు ఇంటర్మీడియట్‌లో జిల్లా మరియు మండల స్థాయి మెరిట్ అవార్డులను అందుకున్నారు, వీరికి రూ. 19.35 లక్షల ప్రోత్సాహకాలు అందించబడ్డాయి. ఎస్సెస్సీలో 585 పైబడి మార్కులు ఇంటర్మీడియట్‌లో 983 పైబడి మార్కులు సాధించిన 82 మంది విద్యార్థులను రాష్ట్ర స్థాయిలో సన్మానించారు. ఎ 55 మంది విద్యార్థులు ఐఐటీలు, ఎన్ఐటీలు మరియు ఎంబీబీఎస్‌లో ప్రవేశాలు పొందారు, వీరికి గౌరవ ముఖ్యమంత్రి గారు ఒక్కొక్కరికి రూ. 1 లక్ష చొప్పున బహుమతిగా అందించారు. 116 మంది విద్యార్థులు ఆర్‌జియుకెటిలలో ప్రవేశాలు పొందారు. అజీమ్ ప్రేమ్‌జీ విశ్వవిద్యాలయం సహకారంతో ప్రిన్సిపాల్‌లకు నాయకత్వ శిక్షణ మరియు ఉపాధ్యాయులకు సామర్థ్య నిర్మాణ కార్యక్రమాలు అమలు చేయబడ్డాయి. కోటక్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ సహకారంతో మూడు సంవత్సరాల ఇంగ్లీష్ కమ్యూనికేటివ్ స్కిల్స్ ప్రోగ్రామ్ అమలు చేయబడింది. మౌలిక సదుపాయాల అభివద్ధి కోసం రూ. 79.18 కోట్లు మంజూరు చేయబడ్డాయి.

## నిధులు పొందిన రాష్ట్రాల్లో ఏపీ మూడోది

-మొదటిపేజీ తరువాయి

మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ.. మిగిలిన నిధుల విడుదల కోసం కేంద్ర ఆర్థిక శాఖతో తక్షణమే చర్చించాలని ఉన్నతాధికారులను ఈ సందర్భంగా ఆదేశించారు. పూర్తి స్థాయిలో కేంద్ర సాయం సాధించాలని వారికి మంత్రి స్పష్టం చేశారు. ఈ కూటమి ప్రభుత్వ హయాంలో 15వ ఆర్థిక సంఘం నిధుల వినియోగం పెరగడంపై కేంద్రం సంతృప్తి వ్యక్తం చేసిందన్నారు. ఏపీలో ఎన్డీయే ప్రభుత్వ కృషిని ఈ సందర్భంగా కేంద్రం గుర్తించిందన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులు పూర్తి స్థాయిలో పొందిన జాబితాలో ఆంధ్రప్రదేశ్ మూడో రాష్ట్రంగా ఉందన్నారు. దీనిపై వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ హర్షం వ్యక్తం చేశారు

## ఏపీలో ఎక్కడ చూసినా సంక్రాంతి శోభ

**తిరుపతి :** ఆంధ్రప్రదేశ్‌లో సంక్రాంతి సందడి ఈసారి సరికొత్త శోభను సంతరించుకుంది. వైసీపీ ఐదేళ్ల పాలనలో పండుగ అంటే కేవలం కాసినోలు, కోడి పందాలు, జూద వినోదాలే అన్నట్లుగా సాగిన పరిస్థితి నుంచి, నేడు తెలుగు సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా రాష్ట్రం కళకళలాడుతోంది. పాలకుల ఆలోచనా ధోరణి మారితే ప్రజల ఉత్సాహం ఎలా ఉంటుందో ప్రస్తుత ఏపీ వేడుకలే నిదర్శనంగా నిలుస్తున్నాయి.రాజధాని అమరావతి పరిధిలోని విజయవాడ పున్నమి ఘాట్, భవానీ ద్వీపంలో ప్రభుత్వం ఆవకాయ్-అమరావతి సినిమా, సంస్కృతి, సాహిత్యోత్సవం నిర్వహిస్తోంది. తెలుగువారి ఐకానిక్ రుచి ఆవకాయ పేరుతో జరుగుతున్న ఈ వేడుకల్లో సాహిత్యం, కళలు, సినిమా విశ్లేషణలు , సాంస్కృతిక కార్యక్రమాలతో కృష్ణమ్మ తీరం ఆధ్యాత్మిక, సామాజిక చైతన్యానికి వేదికైంది. జూదానికే పరిమితం కాకుండా, తెలుగు మేధో సంపత్తిని ప్రపంచానికి చాటాలనే లక్ష్యం ఇక్కడ కనిపిస్తోంది.డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తన సొంత నియోజకవర్గమైన పిఠాపురాన్ని పీఠికాపురం పేరిట ఆధ్యాత్మిక, సంప్రదాయ వేడుకలకు కేంద్రంగా మార్చారు. మూడు రోజుల పాటు జరిగే ఈ సంక్రాంతి మహోత్సవంలో గంగిరెద్దుల ఆటలు, హరిదాసుల కీర్తనలు, జానపద కళారూపాలతో పాతకాలపు పల్లెటూరి పండుగ వాతావరణాన్ని తలపిస్తోంది. పీఠికాపురం పురావైభవాన్ని గుర్తు చేస్తూ సాగుతున్న ఈ వేడుకలు స్థానికుల్లో అపూర్వమైన ఉత్సాహాన్ని నింపాయి.గతంలో పండుగ రోజుల్లో అశ్లీల నృత్యాలు, అక్రమ జూద కేంద్రాలతో భయానక వాతావరణం ఉండేదన్న విమర్శలు ఉండేవి. కానీ ఇప్పుడు ప్రభుత్వం అధికారికంగా సాంస్కృతిక ఉత్సవాలను ప్రోత్సహిస్తుండటంతో సామాన్య ప్రజలు కుటుంబాలతో కలిసి పండుగను ఆస్వాదిస్తున్నారు. హరిదాసుల దీవెనలు, ముగ్గుల పోటీలు, సంప్రదాయ వంటకాలతో ప్రతి ఇల్లు ఒక కళానిలయంగా మారింది. ఇది కేవలం పండుగ మార్పు మాత్రమే కాదు, రాష్ట్రంలో వచ్చిన పాలనాపరమైన మార్పుకు ప్రతిబింబం. ఏపీలో ఇప్పుడు కనిపిస్తున్న సంక్రాంతి కళ కేవలం వినోదం కోసం మాత్రమే కాదు

# జాయింట్ కలెక్టర్, ఎస్పీలను కలిసిన పరిటాల శ్రీరామ్

- అనంతపురం జిల్లా జేసీ బదిలీ నేపథ్యంలో శ్రీరామ్ భేటి
- శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీతో మర్యాదపూర్వక భేటి

**అంకుశం న్యూస్ అనంతపురం జనవరి 13:** అనంతపురం జిల్లా జాయింట్ కలెక్టర్ శివనారాయణ శర్మ, శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ లతో ధర్మవరం నియోజకవర్గ తెదేపా ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ మర్యాదపూర్వకంగా భేటి అయ్యారు. మంగళవారం అనంతపురంలో క్యాంప్ కార్యాలయానికి వచ్చి జేసీని ఆయన ఛాంబర్ లో కలిశారు. తాజాగా ఆయన శ్రీ అన్నమయ్య జిల్లాకు బదిలీ అయిన నేపథ్యంలో శ్రీరామ్ కలిశారు. జిల్లాలో బాధ్యతలు చేపట్టిన రోజు నుంచి రాప్తాడు నియోజకవర్గ పరిధిలోని మూడు మండలాల అభివృద్ధికి సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మధ్యాహ్నం శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ను పుట్టపర్తిలోని ఎస్పీలో కార్యాలయంలో కలిశారు. ధర్మవరం నియోజవర్గంలోని పలు అంశాల గురించి చర్చించారు. శాంతి భద్రతల విషయంలో తమ వైపు నుంచి పూర్తి సహకారం ఉంటుందని శ్రీరామ్ అన్నారు.





శ్రీసత్యసాయి జిల్లా విద్యుత్ శాఖ ఎస్ఈ సంపత్ కుమార్ ను కూడా పరిటాల శ్రీరామ్ కలిశారు. ఆయన సీజీఎంగా పదోన్నతి పొందగా.. పుట్టపర్తి లోని సాయి ఆరామంలో ఆత్మీయ అభినందన సభ నిర్వహించారు. ఈ నేపథ్యంలో సంపత్ కుమార్ ను ఘనంగా సత్కరించారు. జిల్లాలో విశేషమైన సేవలందించారని.. ఇందుకు ప్రజల తరుపున శ్రీరామ్ కృతజ్ఞతలు చెప్పారు. జేసీ, ఎస్పీ, ఎస్ఈలకు ఆయన సంక్రాంతి శుభాకాంక్షలు కూడా తెలిపారు...

# అడవి బ్రాహ్మణపల్లి తాండ... శ్రీ మారెమ్మ తల్లి జాతరలో పాల్గొన్న మంత్రి సత్యకుమార్ యాదవ్

, **అంకుశం న్యూస్ ధర్మవరం జనవరి 13:** ధర్మవరం నియోజకవర్గం, ముదిగుబ్బ మండలంలోని అడవి బ్రాహ్మణపల్లి తాండ గ్రామంలో ఘనంగా నిర్వహించిన శ్రీ మారెమ్మ తల్లి జాతర మహోత్సవంలో రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముందుగా శ్రీ మారెమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించి అమ్మవారికి విశేష పూజలు అర్పించారు. అనంతరం సంప్రదాయ పల్లకి సేవా కార్యక్రమంలో పాల్గొని గ్రామ ప్రజలతో కలిసి జాతర ఉత్సవంలో భాగమయ్యారు. గ్రామ ప్రజలు సంప్రదాయాలను, ఆచారాలను పరిరక్షిస్తూ తరతరాలుగా కొనసాగిస్తున్న ఈ విధమైన జాతరలు మన సంస్కృతికి



ప్రతీకలని మంత్రి పేర్కొన్నారు. గ్రామ దేవతల ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ జాతర గ్రామ ఐక్యతకు, సామాజిక సౌహార్దానికి ప్రతీకగా నిలుస్తుందని, ఇటువంటి సంప్రదాయ వేడుకలు యువతకు మన మూలాలను గుర్తు చేస్తాయని తెలిపారు. ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి, గ్రామాల సంప్రదాయ సంస్కృతిని కాపాడటానికి కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామ ప్రజలు మంత్రివర్యులను ఘనంగా ఆహ్వానించి, సంప్రదాయ రీతిలో సత్కరించారు.

## వైభవంగా సంక్రాంతి ముగ్గుల పోటీ....

- బహుమానం అందజేసిన చిలకం దంపతులు

**అంకుశం న్యూస్ ధర్మవరం జనవరి 13:** ధర్మవరం పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించేలా





సంక్రాంతి ప్రత్యేక ముగ్గుల పోటీలు జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి దంపతుల సమక్షంలో నిర్వహించబడింది. ఈ ముగ్గుల పోటీలకు జడ్జిలుగా ఉపాధ్యాయులు కరుణ, లత, వీరనారమ్మ వ్యవహరించి పర్యవేక్షణ వహించారు. ధర్మవరం పట్టణానికి చెందిన మొత్తం 115 మంది మహిళా పోటీదారులు ఈ ముగ్గుల పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా చిన్నారులు మాస్టర్‌తో కలిసి డాన్స్‌లు ప్రదర్శించి ప్రేక్షకులను అలరించారు. కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారులకు ప్రత్యేకంగా బుక్ మరియు పెన్‌లను అందజేశారు. ముగ్గుల పోటీలో గెలుపొందిన విజేతలు ప్రథమ బహుమతి కే. పద్మావతి గారికి 10016/- ద్వితీయ బహుమతి కే. ప్రసన్నలక్ష్మి గారికి 5016/- తృతీయ బహుమతులు ఎస్. సాయి సుష్మ, సాయి కీర్తి గార్లకి 2016/- మరియు పోటీలో పాల్గొన్న ప్రతి మహిళకు ప్రత్యేక బహుమతి క్రింద హాట్ బాక్స్ లను అందజేయడం జరిగింది.

## ప్రజలకు భోగిమకర సంక్రాంతికనుమ శుభాకాంక్షలు

- జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్,

**అంకుశం ప్రతినిధి పుట్టపర్తి, జనవరి 13** :శ్రీ సత్యసాయి జిల్లా ప్రజలందరికీ భోగి, మకర సంక్రాంతి, కనుమ పండుగల శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్, జాయింట్ కలెక్టర్ ఎం. మౌర్య భరద్వాజ్ మంగళవారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. నూతన సంవత్సర ఆరంభంలో వచ్చే ఈ పంట పండుగలు ప్రతి కుటుంబానికి భోగభాగ్యాలు, సుఖసంతోషాలు అందించాలని వారు ఆకాంక్షించారు. భోగి పండుగను సంప్రదాయబద్ధంగా, పర్యావరణ పరిరక్షణకు అనుగుణంగా జరుపుకుంటూ, అందమైన రంగవల్లికలు, రుచికరమైన పిండివంటలు, ఆటపాటలతో బంధుమిత్రుల మధ్య ఆనందోత్సాహాలతో సంక్రాంతి సంబరాలను నిర్వహించుకోవాలని కోరారు. సమైక్య భావంతో, పరస్పర సహకారంతో జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు.



**ప్రతి కుటుంబం భోగి భాగ్యాలతో వెలుగొందాలి**

భోగి మంటల వెచ్చటి వెలుగులు ప్రతి ఇంటికి ఆరోగ్యం, శ్రేయస్సు అందించాలని, మకర సంక్రాంతి కాంతులతో ప్రతి గృహం సంక్షేమం, సౌభాగ్యాలతో శోభాయమానంగా వెలుగొందాలని, కనుమ పండుగతో పల్లెసీమలు పశుసంపద, వ్యవసాయం, ఉద్యాన పంటలతో సుభిక్షంగా కలకళలాడాలని జిల్లా మంత్రులు సవితమ్మ, సత్యకుమార్ యాదవ్ జిల్లా ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ఫలాలు ప్రతి కుటుంబానికి చేరి, ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని వారు ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

## రాష్ట్రాలకు సుప్రీం కోర్టు హెచ్చరిక

**ఢిల్లీ :** దేశవ్యాప్తంగా వీదికుక్కల బెడద తీవ్రమైన నేపథ్యంలో సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. రాష్ట్రాలు వీధి కుక్కల నివారణకు తగిన చర్యలు తీసుకోకుంటే కఠిన చర్యలు విధిస్తామని ప్రకటించింది. శునకాలు కరవడం వల్ల పిల్లలు లేదా పెద్దలు ఎటువంటి ప్రమాదానికి గురైనా దాని సంబంధించి రాష్ట్రాలే పరిహారం చెల్లించేలా ఆదేశిస్తామని హెచ్చరించింది. దేశవ్యాప్తంగా వీధికుక్కల దాడులు పెరగడంతో ప్రజలలో రేబీస్‌తో పాటు ఇతర ప్రమాదకర వ్యాదులు పెరిగాయి. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు ఈ కేసును సుమోటోగా తీసుకొని విచారణ చేపట్టింది. విద్యాసంస్థలు, ఆసుపత్రులు, బస్టాండ్లు, క్రీడా సముదాయాలు, రైల్వే స్టేషన్ల వంటి ప్రజా ప్రదేశాల నుంచి వీధి కుక్కలను తొలగించాలని, వాటిని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన డాగ్ షెల్టర్లకు తరలించాలని అధికారులను ఆదేశించింది. అయితే తాజాగా ఈ కుక్కల బెడద కేసును సుప్రీంకోర్టు జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతా, జస్టిస్ ఎన్.వీ అంజారియాలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం ఈ రోజు( మంగళవారం) మరోసారి విచారించింది. ఈ నేపథ్యంలో జస్టిస్ విక్రమ్ నాథ్ కీలక వ్యాఖ్యలు చేశారు "వీధి కుక్కల బెడద నివారణకు రాష్ట్రాలు సరైన చర్యలు తీసుకోకుంటే పెద్దలను, పిల్లలను కుక్కలు కరిస్తే అధిక మెత్తంలో రాష్ట్రాలు పరిహారం చెల్లించేలా ఆదేశిస్తాం. అదేవిధంగా కుక్కలకు ఫుడ్ పెట్టేవారు వారి ఇంట్లోని వాటిని పెంచుకొని అక్కడే వాటికి తిండిపెట్టండి". అని జస్టిస్ తీవ్రవ్యాఖ్యలు చేశారు. జంతు ప్రేమికులము అని చెప్పుకునే సంస్థలు తొమ్మిదేళ్ల బాలుడిపై శునకాలు దాడి చేసినప్పుడు ఏందుకు బాధ్యత తీసుకోలేదు అని జస్టిస్ ప్రశ్నించారు. అదే విధంగా కుక్కలకు ఆహారం ఇచ్చేవారిపై వేదింపులకు గురవుతున్నాయి అని వచ్చిన పిటిషన్‌ను తీసుకోవడానికి సుప్రీంకోర్టు నిరాకరించింది. అది శాంతిభద్రతల సమస్యని అలా వేధింపులకు గురైన వారు వ్యక్తిగతంగా కేసు నమోదు చేసుకోవాలని సూచించింది. వీధుల్లోని అన్ని కుక్కలను తొలగించాలని తామెప్పుడూ ఆదేశించలేదని యనిమల్ బర్త్ రూల్ ప్రకారం చికిత్స కాని వాటిని షెల్టర్లకు తరలించాలని తెలిపినట్లు సుప్రీం ధర్మాసనం పేర్కొంది.

## ఇరాన్ లో భగ్గుమన్న ప్రజాగ్రహం...

ఇరాన్‌లో గత రెండు వారాలుగా కొనసాగుతున్న ఆందోళనలు తీవ్ర రూపం దాల్చాయి. ఈ నిరసనల్లో భద్రతా సిబ్బందితో సహా దాదాపు 2,000 మంది మరణించినట్లు ఇరాన్‌కు చెందిన ఓ సీనియర్ అధికారి వెల్లడించారు. ఈ విషయాన్ని ఆయన రాయిటర్స్ వార్తా సంస్థకు తెలిపారు. ఇరాన్ ప్రభుత్వం ఇంత పెద్ద సంఖ్యలో మరణాలను అంగీకరించడం ఇదే మొదటిసారి. దేశంలో నెలకొన్న తీవ్ర ఆర్థిక సంక్షోభం, అధిక ద్రవ్యోల్బణం, స్థానిక కరెన్సీ (రియాల్) విలువ పడిపోవడంతో ప్రజలు రోడ్లపైకి వచ్చారు. డిసెంబర్ 28, 2025న తెహ్రాన్‌లోని గ్రాండ్ బజార్‌లో మొదలైన ఈ నిరసనలు, అనతికాలంలోనే దేశంలోని 31 రాష్ట్రాలకు విస్తరించాయి. ఈ మరణాలకు ఉగ్రవాదులే కారణమని, వారే ప్రజలు, భద్రతా సిబ్బందిని లక్ష్యంగా చేసుకుని దాడులు చేస్తున్నారని సదరు అధికారి ఆరోపించారు. అయితే, మృతుల్లో పౌరులు ఎంతమంది, భద్రతా సిబ్బంది ఎంతమంది ఉన్నారనే వివరాలు వెల్లడించలేదు. 1979 ఇస్లామిక్ విప్లవం తర్వాత అధికారంలోకి వచ్చిన మతపరమైన నాయకత్వానికి, గత మూడేళ్లలో ఇదే అతిపెద్ద అంతర్గత సవాలుగా మారింది. ఆర్థిక సమస్యలపై నిరసనలు చట్టబద్ధమే అని చెబుతూనే, ప్రభుత్వం కఠినమైన భద్రతా చర్యలు తీసుకుంటోంది. ఈ అల్లర్ల వెనుక అమెరికా, ఇజ్రాయెల్ హస్తం ఉందని ఇరాన్ ప్రభుత్వం ఆరోపిస్తోంది. గత కొన్ని రోజులుగా దేశవ్యాప్తంగా ఇంటర్నెట్ సేవలను నిలిపివేయడంతో సమాచార వ్యాప్తికి తీవ్ర అంతరాయం ఏర్పడింది. భద్రతా బలగాలు, నిరసనకారుల మధ్య ఘర్షణలు, కాల్పుల ఘటనలకు సంబంధించిన వీడియోలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో ఇరాన్ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందనేది ఆసక్తికరంగా మారింది.

## భారత ఆవిష్కరణలకు నెట్‌ఫ్లిక్స్ చేయూత

భారత ప్రభుత్వ ప్రిన్సిపల్ సైంటిఫిక్ అడ్వైజర్ కార్యాలయం, కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ కలిసి ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్‌తో కీలక భాగస్వామ్యం కుదుర్చుకున్నాయి. 'ఆత్మనిర్భర్ భారత్' స్ఫూర్తికి అనుగుణంగా 'ఇన్‌స్పైరింగ్ ఇన్నోవేటర్స్ - నయే భారత్ కీ నయీ పెహచాన్' పేరుతో ఒక నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాన్ని మంగళవారం సంయుక్తంగా ప్రారంభించాయి. కథల ద్వారా నైపుణ్యాలను, స్టార్టప్‌లను ప్రోత్సహించి దేశంలో ఆవిష్కరణల వ్యవస్థను బలోపేతం చేయడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం. ఈ కార్యక్రమం కింద, సామాజిక ప్రయోజనం లక్ష్యంగా పనిచేస్తున్న 8 భారతీయ స్టార్టప్‌లను పీఎస్‌ఏ కార్యాలయం ఎంపిక చేసింది. ఈ స్టార్టప్‌ల విజయగాథలను దేశంలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజైన్, సత్యజిత్ రే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫిల్మ్ అండ్ టెలివిజన్ సహా 8 ప్రతిష్ఠాత్మక విశ్వవిద్యాలయాలకు చెందిన విద్యార్థులు యానిమేటెడ్ లఘుచిత్రాలుగా రూపొందించారు. నెట్‌ఫ్లిక్స్ ఫండ్ ఫర్ క్రియేటివ్ ఈక్విటీ సహకారంతో గ్రాఫిటీ స్టూడియోస్ ఈ ప్రాజెక్టును అమలు చేసింది. ఈ చిత్రాలకు అవసరమైన వాయిస్‌ఓవర్‌లను, నేషనల్ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (చీఖీణజ) భాగస్వామ్యంతో నెట్‌ఫ్లిక్స్ నిర్వహిస్తున్న 'వాయిస్‌బాక్స్' స్కిల్లింగ్ ప్రోగ్రాం అభ్యర్థులు అందించారు. ఈ కార్యక్రమంలో శిక్షణ పొందిన 26 మంది విద్యార్థులలో 50 శాతం మహిళలు ఉండగా, పలువురు ద్వితీయ శ్రేణి నగరాల నుంచి రావడం గమనార్హం.

## ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు...

-- జిల్లా ఎస్పీ పి.జగదీష్

ఇంటిల్లిపాది సంతోషంగా పండుగ జరుపుకోవాలని ఎస్పీ ఆకాంక్ష

**అంకుశం క్రైమ్ న్యూస్ జనవరి 13:** అనంతపురం జిల్లాలోని అన్ని నియోజకవర్గాల ప్రజలకుసంక్రాంతి పండుగ పురస్కరించుకుని జిల్లా ప్రజలకు, పోలీసు సిబ్బందికి, మీడియా సోదరులకు... ఇలా అన్ని వర్గాల ప్రజలకు జిల్లా ఎస్పీ పి.జగదీష సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ పర్వదినం అందరి జీవితాలలో నూతన కాంతులు, సంతోషాలు నింపాలని కోరారు. తెలుగు సంస్కృతి, సంప్రదాయాల మేలవింపుతో ఇంటిల్లిపాది సంతోషంగా సంక్రాంతి పండుగను నిర్వహించుకోవాలని జిల్లా ఎస్పీ జగదీష్ ఆకాంక్షించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాల జోలికెళ్లకుండా భోగి, మకర సంక్రాంతి, కనుమ పండుగలు ఆనందంగా జరుపుకోవాలని జిల్లా ఎస్పీ జగదీష్ ప్రజలకు సూచించారు.



## రైతుల సంక్షేమమే చంద్రన్న లక్ష్యం

- :తుంగభద్ర డ్యాంకు కొత్త గేటును ఏర్పాటు చేసాం
- : కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం ప్రాజెక్టులకు పెద్దపీట వేసింది అనడానికి ఇదొక ఉదాహరణ..
- : రాష్ట్ర ఆర్థిక & ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్

**అంకుశం న్యూస్ అనంతపురం, జనవరి 13 :** రాష్ట్రంలో రైతుల సంక్షేమమే లక్ష్యంగా చంద్రబాబు నాయుడు పరిపాలన కొనసాగుతున్నదని రైతులకు అన్ని విధాలుగా ప్రభుత్వం అండగా ఉంటుందని ఇందుకు ఉదాహరణ ఈరోజు ప్రభుత్వం తీసుకున్న చొరవ అనిలితుంగభద్ర డ్యాంకు గతంలో ఉన్న పాత గేట్లను తొలగించి వాటి స్థానంలో కొత్త గేట్లు ఏర్పాటు చేస్తున్నందున, అందులో భాగంగా ఈరోజు గేట్ నెంబర్ 18 పాత గేటు స్థానంలో కొత్త గేటును విజయవంతంగా అమర్చడం జరిగిందని రాష్ట్ర ఆర్థిక & ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ తెలిపారు. తుంగభద్ర డ్యాంకు గతంలో ఉన్న పాత గేట్లను తొలగించి కొత్త గేట్లు ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం ప్రాజెక్టులకు పెద్ద పేట వేసింది అనడానికి ఇదొక ఉదాహరణ పేర్కొన్నారు.



## రైతుకూలీలతో సరదాగా గడిపిన ఎమ్మెల్యే పరిటాల సునీత

- రైతుల పొలాలకు వెళ్లి అనపకాయలు కొన్న ఎమ్మెల్యే



**అంకుశం న్యూస్ అనంతపురం జనవరి 13:** రాప్తాడు నియోజకవర్గంలోని రైతుల పొలాల్లో సంక్రాంతి శోభ కనిపిస్తోంది. రైతులు పండించిన పంటను మార్కెట్ కు తరలిస్తూ బిబీబిజీగా కనిపించారు. ముఖ్యంగా సంక్రాంతి పండుగలో భాగమైన అనపకాయల తోటలు రామగిరి, చెన్నేకొత్తపల్లి, కనగానపల్లి మండలాల్లో ఎక్కువగా సాగు చేస్తున్నారు. ఎమ్మెల్యే సునీత పండుగ సందర్భంగా రైతుల పొలాల వద్దకు వెళ్లి వారిని పలుకరించారు. గంగంపల్లి దగ్గర రైతు కురుబ లక్ష్మన్న పొలానికి వెళ్లి అక్కడ అనపకాయలు కొన్నారు. రైతులతో పంట దిగుబడులు, ధరలు గురించి ఆరా తీశారు. మరోవైపు కూలీలతో కూడా మాట్లాడుతూ పంటను, దిగుబడుల్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ గ్రామాల్లో సంక్రాంతి కళ కనిపిస్తోందన్నారు. భోగి రోజు ప్రధానంగా వండే అనపకాయలు రైతుల పొలాల వద్ద కొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. రైతులకు అన్ని విధాలుగా ఈ ప్రభుత్వం అండగా ఉంటుందని.. అన్ని వర్గాలవారు ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో సంతోషంగా ఉన్నారన్నారు.



## టీటీడీకి రూ.20 లక్షలు విరాళం



**అంకుశం న్యూస్ తిరుమల జనవరి 13:** టీటీడీ మాజీ సీవీఎస్వోదామోదర్ తన కుటుంబ సభ్యులైన శ్రీ ఈ.కృష్ణకాంత్, యస్.అజయ్ చౌదరిల పేర్ల మీదుగా వేంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్టుకు మంగళవారం చెరో రూ.10 లక్షలు విరాళంగా అందించారు. ఈ మేరకు ఆయన తన కుటుంబ సభ్యులతో కలసి తిరుమలలోని టీటీడీ అదనపు ఈవో క్యాంపు కార్యాలయంలో అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరికి విరాళం డీడీని అందజేశారు.

# రాష్ట్రంలో వైఎస్ జగన్ వైసీపీ పార్టీ ఉండదు

- సొంత నాయకులకు కూడా ఆ పార్టీపై విశ్వాసం లేదన్న పరిటాల సునీత
- వైసీపీ నుంచి టీడీపీలో చేరిన పలువురు నాయకులు, కార్యకర్తలు
- సాదరంగా స్వాగతం పలిన ఎమ్మెల్యే సునీత





**అంకుశం న్యూస్ అనంతపురం జనవరి 13 :** రాష్ట్రంలో వైఎస్సార్సీపీ వైయస్ జగన్ పార్టీ రాబోవు రోజుల్లో ఉండదని పార్టీని ప్రజలు తిరస్కరించాలని వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత వైసీపీ ఊసే ఉండదని.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. చెన్నేకొత్తపల్లి మండలం ముష్టికోవెల గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరారు. వైసీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు 17కుటుంబాల వారు వెంకటాపురంలోని క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ సమక్షంలో టీడీపీలో చేరారు. వారందరికీ కండువాలు వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. వైసీపీ విధానాలు, మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి తీరు నచ్చక టీడీపీలో చేరామని వారు తెలిపారు. ఎమ్మెల్యే సునీత ఆధ్వర్యంలోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని వారు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఓవైపు అభివృద్ధి, ఇంకో వైపు సంక్షేమాన్ని అందిస్తోందన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. వైసీపీ మోసపూరిత విధానాలతో ప్రజలే కాకుండా ఆ పార్టీ నేతలు కూడా విసిగిపోయారన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆ పార్టీ ఒక్క స్థానంలో కూడా గెలిచే పరిస్థితి ఉండదన్నారు. ప్రజలంతా కూటమి పాలనపై హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు....

# ఎంతో మంది ప్రయాణికులపాలిట వరంగామారిన జన్మభూమి హాల్ట్

- హాల్ట్ సాధించడమే గాకుండా స్థితిగతులను తెలుసుకుంటూ హాల్టు శాశ్వతం చేసేందుకు ఎమ్మెల్యే చేస్తున్నకృషి అద్భుతం





**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జనవరి 13:** ఇటీవలే అత్యంత ఘనంగా అనపర్తి రైల్వే స్టేషన్ లో జన్మభూమి ఎక్స్ప్రెస్ హాల్ట్ ప్రారంభోత్సవం జరిగిన సంగతి అందరికీ తెలిసిందే. పండుగ ముందే జన్మభూమి హాల్ట్ ఇవ్వడంతో ఆనందాన్ని వ్యక్తం చేస్తున్న ప్రయాణికులు దీంతో జన్మభూమి హాల్ట్ ఫీడ్ బ్యాక్ కోసం ఎమ్మెల్యే నల్లమిల్లి అనపర్తి రైల్వే స్టేషన్ ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన రైల్వే స్టేషన్లో అధికారులను జన్మభూమి హాల్టు స్థితిగతుల గురించి తెలుసుకున్నారు. అనపర్తి నుండి జన్మభూమి ఎక్స్ప్రెస్ ద్వారా సికింద్రాబాద్ వైపు రోజు 200 మందికి పైగా వెళుతున్నట్టు మరో రెండు వందల మంది వస్తున్నట్లు అలాగే విశాఖపట్నం వైపుగా కూడా ఇదే పరిస్థితి ఉన్నట్లు అధికారులు నల్లమిల్లికి తెలియజేశారు. రత్నాచల్ ఎక్స్ప్రెస్ కంటే జన్మభూమి ఎక్స్ప్రెస్ మరింత సూపర్ హిట్ అయిందని గోల్ రీచ్ అయ్యారని ప్రయాణికులు జన్మభూమి కే పోస్టు ప్రిపరేషన్ ఇస్తున్నట్టు అధికారులు తెలియజేశారు. హాల్టు ఇచ్చిన తర్వాత మూడు నెలలపాటు ఆక్యుఫెన్సీ గురించి రైల్వే బోర్డు పరిశీలించనున్న నేపథ్యంలో పరిస్థితి ఎలా ఉందని తెలుసుకోవడం కోసం తాను ఈరోజు రైల్వే స్టేషన్ కు వచ్చినట్లు ఎమ్మెల్యే నల్లమిల్లి చెప్పగా ఆక్యుఫెన్సీ బాగున్నట్లు అధికారులు తెలియజేశారు. అనపర్తి ప్రజలందరూ మూడు నెలలపాటు ఖచ్చితంగా అనపర్తి కోటాలోనే ఆన్లైన్లో గానీ, రైల్వే స్టేషన్ కౌంటర్ లో గానీ టికెట్లు బుక్ చేసుకుని హాల్ట్ ని శాశ్వతం చేసుకునేందుకు ప్రయత్నించాలని ఎమ్మెల్యే కోరారు.

# ఫిబ్రవరి 2 నుంచి 9 వరకు పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ

- రీ-సర్వే పూర్తయిన గ్రామాల్లో పకడ్బందీగా పంపిణీ జరగాలి
- జాయింట్ కలెక్టర్ ఎం. మౌర్య భరద్వాజ్



**అంకుశం ప్రతినిధి పుట్టపర్తి, జనవరి 13 :** జిల్లాలో రీ-సర్వే పూర్తయిన గ్రామాల్లో పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ ఎం. మౌర్య భరద్వాజ్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ నుంచి ఆయా మండల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, ఫిబ్రవరి 2 నుంచి 9వ తేదీ వరకు చేపట్టనున్న పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమంపై తీసుకోవాల్సిన విధివిధానాలు, ముందస్తు ఏర్పాట్లపై జేసి దిశా నిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో రీ-సర్వే పూర్తయినా ఇంకా పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ కాని గ్రామాల విషయంలో, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి రెండు గ్రామాల చొప్పున ఎంపిక చేసి ఈ పంపిణీ కార్యక్రమంలో భాగం చేయాలని తెలిపారు. అర్హులైన ప్రతి రైతుకూ ఎలాంటి ఇబ్బందులు లేకుండా పాసుపుస్తకాలు అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పాసుపుస్తకాల పంపిణీ సమయంలో భూ రికార్డులు, సర్వే వివరాలు సక్రమంగా ఉండేలా ముందుగానే పరిశీలించాలని, రైతులకు సందేహాలు తలెత్తకుండా స్పష్టమైన సమాచారం అందించాలని తెలిపారు. అలాగే పంపిణీ ప్రక్రియలో పారదర్శకత పాటిస్తూ, ఎలాంటి ఫిర్యాదులకు ఆస్కారం లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని జేసి పేర్కొన్నారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా రెవెన్యూ అధికారి సూర్యనారాయణ రెడ్డి, ఆర్డీఓలు సువర్ణ, మహేష్, వివిఎస్ శర్మ, ఆనందకుమార్, కలెక్టరేట్ ఏఓ సక్సేన, మండల తాసిల్దార్లు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలిపిన దారపనేని



**కనిగిరి జనవరి 13 అంకుశం న్యూస్:** కనిగిరి నియోజకవర్గ శాసనసభ్యులు, ఒంగోలు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కి, తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, శ్రేయోభిలాషులకు, మిత్రులకు వారి కుటుంబ సభ్యులకు కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలిపారు. భోగి పండుగనాడు దక్షిణాయణంలో తాము ఎదుర్కొన్న కష్టాలు, బాధలను భోగిమంటల రూపంలో అగ్ని దేవుడికి సమర్పించి రాబోయే ఉత్తరాయణం లో భోగిమంటల వెలుగులలో భోగభాగ్యాలను ప్రసాదించమని ప్రజలు ప్రార్థిస్తారని దారపనేని పేర్కొన్నారు. తెలుగువారు పెద్ద పండుగ అని ముద్దుగా పిలుచుకునే సంక్రాంతి పండుగ రోజున సూర్యుడు మకర రాశి నందు ప్రవేశిస్తాడు. మకర సంక్రమణం జరిగినందున మకర సంక్రాంతి అని పిలుస్తారని, ఇండ్ల ముందు రంగు రంగు ముగ్గులతో, గొబ్బెమ్మలతో స్వాగతం పలుకుతూ, హరిదాసు హరినామ కీర్తనలతో ప్రజలను భక్తి మార్గంలోకి మరలుస్తారని దారపనేని చంద్రశేఖర్ తెలిపారు. కనుమ పండుగ రోజున పంటలు చేతికి అందడంతో తమకు సహాయపడిన పశు పక్షాదులను పూజిస్తారని, కనుమ రోజు రథము ముగ్గులను సూర్యగమనానికి సంకేతముగా వేస్తారని, పెద్దలకు, పోతురాజులకు మొక్కులు జాతరలు చెల్లించి కమ్మని కనుమును ప్రజలందరూ, కుటుంబ సమేతంగా సంతోషంగా జరుపుకోవాలని దారపనేని ఆకాంక్షించారు.

# అడవులను కాపాడుకోవాలి

- : ఇంఛార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ



**అంకుశం న్యూస్ అనంతపురం, జనవరి 13 :** అనంతపురం జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో అడవులకు అగ్గి పడకుండా చూసుకునే బాధ్యత అందరి మీద ఉందని, అడవులను కాపాడుకోవాలని ఇంఛార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ పేర్కొన్నారు. మంగళవారం అనంతపురం నగరంలోని ఇంఛార్జి జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆంధ్ర ప్రదేశ్ అటవీశాఖ ఆధ్వర్యంలో అడవికి నిప్పు, మానవాళికి ముప్పు అనే ఫైర్ అవేర్నెస్ పోస్టర్ ను ఇంఛార్జి జిల్లా కలెక్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఇంఛార్జి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అడవికి నిప్పు, మానవాళికి ముప్పు అని, అడవిలో కాలిపోవడం ద్వారా నష్టాలు నష్టాలు ఉన్నాయని, అడవులను కాపాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా అటవీశాఖ అధికారి టి.చక్రపాణి, అనంతపురం సామాజిక వన విభాగం డిఎఫ్ఓ గురు ప్రభాకర్, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్స్, డిప్యూటీ రేంజ్ అధికారి, సెక్షన్ అధికారి, బీట్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నేతన్న నేస్తం నిధులు విడుదలకు ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలి.

- చేతివృత్తిదారుల సమైక్య రాష్ట్ర అధ్యక్షులు జింకా చలపతి.



**అంకుశం న్యూస్ ధర్మవరం జనవరి 13:** రాష్ట్రంలోని చేనేత కార్మికులకు నేతన్న నేస్తం ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని చేతి వృత్తిదారుల సమైక్య రాష్ట్ర సమితి రాష్ట్ర అధ్యక్షులు జింకా చలపతి తెలిపారు. ఈ సందర్భంగా వారు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఆర్డిఓ ఏ.మహేష్ కు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా నేతన్న నేస్తం బకాయిలను వడ్డీతో సహా వెంటనే కార్మికుల ఖాతాలో జమ చేయాలని, స్థానిక కార్మికులకు 75 శాతముఉపాధి కల్పించేలా తనిఖీలు చేపట్టాలని, నిబంధనలు ఉల్లంఘించే పరిశ్రమల రాయితీలను రద్దుచేసి బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అంతేకాకుండా చేనేత రిజర్వేషన్ చట్టాలను పక్కాగా అమలు చేసేలా చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. చేతి వృత్తి దారులకు విశ్వకర్మ యోజన పథకం రుణాలు మంజూరు చేయాలని, కార్మికుల ఆత్మహత్యలను ఆపడానికి, వారి బతుకు తెరువును కాపాడడానికి వెంటనే స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు శ్రీనివాసులు, ఈశ్వరయ్య, చేన్న భుజంగం, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

## రైతు బజారు ఏర్పాటుకు స్థలం కేటాయించండి

-రాప్తాడు మార్కెట్ కార్యదర్శి కె.రూప్ కుమార్



**రాప్తాడు అంకుశం న్యూస్ జనవరి 13:** మండల కేంద్రం రాప్తాడులో రైతులకు, వినియోగదారులకు ఉపయోగపడేలా ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న రైతు బజారు నిర్వహణకు 50 సెంట్లు, మార్కెట్ కమిటీ కార్యాలయం ఏర్పాటుకు 15సెంట్ల స్థలం కేటాయించాలని ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశాల మేరకు రాప్తాడు మార్కెట్ కమిటీ కార్యదర్శి కె.రూప్ కుమార్, చైర్మన్ వేపకుంట సుధాకర్, వైస్ చైర్మన్ గంగలకుంట కిష్ట తహశీల్దార్ బి.విజయకుమారికి విన్నవించారు. ఈసందర్భంగా ప్రభుత్వం విడుదల చేసిన ఉత్తర్వు కాపీలను మంగళవారం తహశీల్దారుకు అందజేశారు. మార్కెట్ కార్యదర్శి రూప్ కుమార్ మాట్లాడుతూ రైతు బజారు ఏర్పాటు చేయడం వల్ల రైతులకు మధ్యవర్తుల ప్రమేయం లేకుండా మంచి ధరను పొందడం, వినియోగదారులకు తాజా, కాలానుగుణమైన కూరగాయలు, పండ్లు అందుబాటులో ఉంటాయన్నారు. రైతు వినియోగదారునికి నేరుగా లావాదేవీలు ఉండడం వల్ల ఇద్దరికీ లాభం చేకూరుతుందన్నారు, స్థానిక ఆర్థిక వ్యవస్థ బలోపేతమై ఆహార భద్రత కూడా పెరుగుతుందన్నారు. ఇవి రైతులకు, ప్రజలకు మధ్య ప్రత్యక్ష సంబంధం ఏర్పడడం వల్ల తద్వారా నాణ్యతను నిర్ధారించవచ్చన్నారు. రైతులు పండించిన తమ ఉత్పత్తులను నేరుగా విక్రయించుకోవచ్చన్నారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా పలువురు నిరుద్యోగులకు ఉపాధి దొరుకుతుందన్నారు. తహశీల్దారు స్పందిస్తూ సాధ్యమైనంత త్వరలో ప్రభుత్వ స్థలం కేటాయిస్తామని అన్నారు.

## ధర్మవరం పట్టణంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయంలో నిర్మించనున్న రథ మండపానికి మంత్రి సత్య కుమార్ శంకుస్థాపన





**అంకుశం న్యూస్ ధర్మవరం జనవరి 13:** ఈ సందర్భంగా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వై. సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆశీస్సులతో ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నిండాలని, రైతుల పంటలు ఎలాంటి వైపరీత్యాలు లేకుండా సమృద్ధిగా పండాలని, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించాలని, ప్రతి కుటుంబం ఆర్థికంగా, సామాజికంగా మరింత ఎదగాలని ప్రార్థించాను. ధర్మవరం నియోజకవర్గం శాంతియుత వాతావరణంలో, పరస్పర సహకారంతో అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని కోరుకున్నాను. ఈ రథ మండప నిర్మాణం కు ఆయన శంకుస్థాపన చేసారు. ఆలయ అభివృద్ధితో పాటు భక్తులకు మరిన్ని సౌకర్యాలు కల్పించడానికి, ధర్మవరం సాంస్కృతిక వైభవాన్ని మరింత పెంచడానికి దోహదపడుతుంది. ఈ పవిత్ర కార్యక్రమంలో భాగస్వామ్యం కావడం ఎంతో ఆనందంగా ఉంది.అని అన్నారు. ఈ కార్యక్రమం లో ముందుగా ఆలయం అడ్ హాక్ కమిటీ తరుపున చెన్న శీశెట్టి జగదీష్ ప్రసాద్, ఇవో బి ఆర్ వెంకటేశులు టీడీపీ నాయకులు కమతం కాటమయ్య, సందా రాఘవ, పరిసే సుధాకర్, తదితరులు బీజేపీ జనసేన టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## రామవరంలో వెంకాయమ్మ,కృష్ణారెడ్డి లను పరామర్శించిన రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్,ఎమ్మెల్యే సత్తి





**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జనవరి 13:** ఇటీవల గుండెకు స్టెంట్ వేయించుకుని విశ్రాంతి తీసుకుంటున్న అనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, తూర్పుగోదావరి జిల్లా వైయస్ఆర్సీపీ అధికార ప్రతినిధి సబ్బెళ్ళ కృష్ణారెడ్డి ని, అలాగే ఇటీవల అనారోగ్యానికి గురైన రామవరం గ్రామ మాజీ సర్పంచ్ శ్రీమతి సత్తి వెంకాయమ్మని (స్వర్గీయ సత్తి వీర్రెడ్డిభార్య) వైయస్ఆర్సీపీ సీనియర్ నాయకులు, ఆంధ్రప్రదేశ్ మాజీ ఉప ముఖ్యమంత్రి, మాజీ మంత్రివర్యులు, రాజ్యసభ సభ్యులు శ్రీ పిల్లి సుభాష్ చంద్రబోస్ రామవరంలో పరామర్శించారు. ఈ సందర్భంగా వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా పూర్తిగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా రాయవరం మాజీ ఎంపీపీ కోట వెంకట్రావు, రామచంద్రపురం మున్సిపల్ కౌన్సిలర్ శీలం గంగరాజు, ప్రముఖ వాస్తు నిపుణులు, వైయస్ఆర్సీపీ నాయకులు మేడపాటి శేషారెడ్డి, అనపర్తి మండల వైయస్ఆర్సీపీ అధికార ప్రతినిధి నల్లమిల్లి వెంకటరెడ్డి, వైయస్ఆర్సీపీ బీసీ విభాగం నాయకులు మురముళ్ళ చిన్న వెంకటరావు, పార్టీ గ్రామ కమిటీ నాయకులు నల్లమిల్లి అచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి ముగ్గుల పోటీ సందర్బంగా జనసేన రాష్ట్ర నేత చిలకం మధుసూధన రెడ్డి కి సన్మానం!




**అంకుశం న్యూస్ ధర్మవరం జనవరి 13:** ధర్మవరం లో మహిళలకు మంగళవారం సంక్రాంతి ముగ్గులు పోటీలు ఘనంగా నిర్వహించడం జరిగింది. 32 వార్డులో ఈ పోటీలు ఏర్పాటు చేసిన సందర్బంగా వార్డు టీడీపీ నాయకులు తలారి రమేష్, వంట రమేష్ జనసేన రాష్ట్ర నాయకులు ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదనరెడ్డి కి ఘనంగా సన్మానం చేశారు.ఇంకా ఈ కార్యక్రమం లో కొత్త పేట కోటిరెడ్డి రాజారెడ్డి బాల నాగరాజు, చంద్ర శేఖర్, శ్రీ రాములు, నారాయణ స్వామి, విజయ్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.